జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం, ఫిబ్రవరి 21, 2024 పేజీలు - 6



## రాజన్న హుండీ ఆదాయం రూ.1.77 కోట్లు

వేములవాడ, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కింపునుకరీంనగర్ అసిస్టెంట్ ఏసి ఆఫీస్ సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో నగదు 1 కోటి 77లక్షల 74 వేల 752 రూపాయిలు, బంగారం 283 గ్రాముల,100 మిల్లిగ్రాములు, వెండి 11కిలోల,300 గ్రాముల 000 మిల్లిగ్రాములు వచ్చినట్లు ఆలయ ఈఓ డి కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఏఈఓ ఎస్ హరికిషన్, జయకుమారి, బి శ్రీనివాస్, పి నవీన్, ఆలయ ఉద్యోగులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటుగా శ్రీ రాజ రాజేశ్వర సేవాసమితి వారు పాల్గొన్నారు.




### అత్యుత్తమ ఫలితాలతో ప్రభుత్వ కళాశాలకు

## మంచి పేరు తేవాలి

**జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

కరీంనగర్, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి బ్రాండ్ అంబసిడర్లుగా తయారు కావాలని కలెక్టర్ పమేల సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ లోని బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన వార్షికోత్సవానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తద్వారా కళాశాలకు మంచి డిమాండ్ ఉంటుందని పేర్కొన్నారు. కళాశాలలో అడ్మిషన్లు సైతం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించాలని చెప్పారు. తల్లిదండ్రులు, గురువుల నమ్మకాన్ని వమ్ము చేయవద్దని సూచించారు. త్వరలో జరగనున్న పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. చదువులో రాణిస్తున్న పలువురు విద్యార్థులకు మలబార్ గోల్డ్ డైమండ్స్ కంపెనీ తరపున స్కాలర్షిప్లు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ జి జగన్మోహన్ రెడ్డి, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే రవీందర్ రెడ్డి, కరీంనగర్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ సత్య వర్ధన్ రావు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇన్చార్జి షరీఫ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### కరీంనగర్ లో ఘోర

## అగ్ని ప్రమాదం

**దగ్ధమవుతున్న ఇల్లు పేలుతున్న సిలిండర్లు**

**ప్రమాదానికి కారణం జిలేటెన్ సిక్స్?**

**భయం గుప్పెట్లో పరిసర ప్రాంత ప్రజలకు**



కరీంనగర్ బ్యూరో (ప్రజాజ్యోతి )కరీంనగర్ జిల్లా కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఇప్పటికే సుమారు 10 ఇళ్ల వరకు దగ్ధమయ్యాయి సిలిండర్లు పేలిపోతున్నాయి పరిసర ప్రాంత ప్రజలు ఏమి చేయాలో తెలియక దిక్కు తోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్లు చేరుకొని మండల ప్రయత్నం చేస్తున్నారు. తీవ్ర ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంది. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. స్థానికులు కొందరు కొందరు జిలేటన్ స్టిక్స్ పేలుతున్నాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ అధికారులు యంత్రాంగం సంఘటన స్థలంలోనే మకాం వేశారు. మంగళవారం ఉదయం సుభాష్ నగర్లోని పూరి ఇళ్లలో భారీగా మంటలు చెలరేగాయి. మంటల ధాటికి దాదాపు ఐదు ఇళ్లలో గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఈ పేలుడు కారణంగా చుట్టు పక్కల ప్రాంతాలకు మంటలు వ్యాపించాయి. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మంటలు ఇంకా అదుపులోకి రానట్లు తెలుస్తోంది. కాగా, ఆ గుడిసెల్లో నివసించే కార్మికులంతా మేడారం జాతరకు కుటుంబసమేతంగా తరలి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి గత 20 ఏళ్లుగా కార్మికులు ఆ పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### జిల్లాకు పేరు, ప్రతిష్టలు తెచ్చేలా

## శిక్షణ పొందాలి

**అదనపు ఎస్పీ చంద్రయ్య**




రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్లజిల్లాకు పోలీస్ కానిస్టేబుళ్ళ నియామకంలో భాగంగా స్టయిఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళగా ఎంపికై, తొమ్మిది నెలల శిక్షణకు వెళ్ళుతున్న ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ చంద్రయ్య జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాపరిధిలో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుళ్ళ నియామకాల్లో సివిల్, ఆర్మడ్ రిజర్వ్ లో కానిస్టేబుళ్లుగా ఎంపిక కాగా ఇందులో 79మంది పురుషుల్లో 31 మంది సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు, 48మంది ఆర్మ్డ్ రిజర్వ్ ట్రైనీకానిస్టేబుళ్ళు వున్నారన్నారు. అలాగే 26 మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్ళల్లో 17 మంది మహిళలు సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు, 09 మంది మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్ళు వున్నారని, వీరందరికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీతో పాటు, ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాలో తొమ్మిది నెలల శిక్షణ అందజేయబడుతుందని, నేటి పరిస్థితులకు తగ్గట్లుగా ప్రజలకు సేవలందించే రీతిలో ట్రైనీ కానిస్టేబుళ్ళకు శిక్షణ సమయంలో మానసికంగా, శారీరకంగా, అలాగే వివిధ అంశాలపై అవగాహన కల్పించే తరహాలో శిక్షణ అందజేయబడుతుందని అన్నారు. ఎలాంటి పరిస్థితులోనైనా విజయంగా సాధించే తరహాలో శిక్షణ అందించబడుతుందని, పొందే శిక్షణతో పదవీ విరమణ పోందే వరకు ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కోనే పోలీస్ అధికారిగా రూపాంతరం చెందుతారని అదనపు ఎస్పీ తెలిపారు. అనంతరం శిక్షణకు తరలివెళ్తున్న ట్రైనీ కానిస్టేబుళ్ళకు అందిస్తున్న కిట్ ఆర్టికల్స్ అందించారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సిఐ సదన్ కుమార్, ఆర్ఐ మాధుకర్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## పార్టీకి విరుద్ధమైన చర్యలు చేపడితే ఉపేక్షించేది లేదు

**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

**కాంగ్రెస్ నేతకు షోకాస్ నోటీస్**


DISTRICT CONGRESS COMMITTEE
KARIMNAGAR

కరీంనగర్, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన హుజురాబాద్ నియోజకవర్గం, జమ్మికుంట పట్టణానికి చెందిన మూడవ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్, అదే ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దాడికి పాల్పడిన రవీందర్ కు కాంగ్రెస్ పార్టీ నుండి షోకాస్ నోటీస్ జారీ చేయడం జరిగింది. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మంగళవారం షోకాజు నోటీసు ప్రకటన జారీ చేశారు. ఇలాంటి ఘటనలను కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ సహించదని, ఈ విధమైన చర్యలకు పాల్పడిన వారి పట్ల కాంగ్రెస్ పార్టీ కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేస్తూ, ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని అయితే గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో భూకబ్జాలకు అవినీతి అక్రమాలకు పాల్పడిన ఆ పార్టీ నేతలు అమాయకులైన పేద మధ్యతరగతి ప్రజల భూములు ఆస్తులను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నవిషయంలో అడ్డుకున్న వారిపట్ల అమానుషంగా జరిపిన దాడులపై సాక్షాధారాలు ఉన్నప్పటికీ వారిపై తెరాస పార్టీ అధిష్టానం విధానపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాలని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెరాస కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు భూకబ్జాలకు పాల్పడ్డట్టు నిరూపించబడినప్పటికీ కూడా మాజీ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పార్టీలకతీతంగా చట్ట విరోధమైన చర్యలు ఎవరు చేపట్టినా, భూ కబ్జాలకు అవినీతి అక్రమాలకు ఎవరు పాల్పడినా, ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన విషయాన్ని మరోసారి పత్రికా ముఖంగా గుర్తు చేస్తున్నామన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా

**- ఎన్నికల్లో ఓటరు జాబితానే కీలకం**

**- జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత**



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) : ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పారదర్శకంగా ఓటరు జాబితాను తయారు చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్టేక్ హోల్డర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పారదర్శకమైన ఖచ్చితమయిన, శుద్ధమైన ఓటరు జాబితా తయారుచేయాలని అన్నారు. ఇక ముందు జరిగే ఎన్నికలకు ఓటరు జాబితా కీలకమని అన్నారు. ప్రముఖులు, ముఖ్యుల పేర్లు తప్పిపోకుండ చూడాలని, అర్హత కలిగిన వారిని ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ రిసోర్స్ పర్సన్ లు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలని, మరణించిన వారి పేర్లను తొలగించాలని, 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లను నిబంధన ప్రకారం తొలగించాలని సూచించారు. అంతకు ముందు స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ అన్ని శాఖల సహకారంతో ఓటరు జాబితాను పారదర్శకంగా నిర్వహించామని అన్నారు. కళాశాలలో, వివిధ విద్యాలయాల్లో అర్హత కలిగిన వారి పేర్లను ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. బూత్ స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. కాలేజ్ అంబాజీడర్ల పేర్లను ప్రతిపాదించాలని, ఆ జాబితాలను రెండు రోజుల్లో పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా లోటస్ పాండ్ పాఠశాల వార్షికోత్సవం

- **విద్యార్థులు జీవన ప్రమాణాలు అలవర్చుకోవాలి**
- **అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
- **ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానం**
- **కరస్పాండెంట్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు**







జమ్మికుంట, ఫిబ్రవరి20( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎం పి ఆర్ గార్డెన్స్ లో లోటస్ పాండ్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభించారు.. విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ డా. పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని అన్నారు.తల్లితండ్రులు కూడా వారికి ఎన్ని పనులు ఉన్న కొంత సమయాన్ని పిల్లలతో కూడా గడుపుతూ ఉన్నట్లయితే తల్లిదండ్రులపై సమాజంపై అవగాహన కలుగుతుందని అన్నారు. దీంతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడుతుందన్నారు..విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన విద్యను అందించుటకు రెసిడెన్షియల్ అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.. అనంతరం పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న యూకేజీ విద్యార్థులకి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ని చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అందించారు..వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు,పాఠశాలలో అత్యధిక హాజరు శాతం ఉన్న విద్యార్థుల కు బహుమతి ప్రధానం చేశారు..ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకునేలా ప్రదర్శించారు. కేరళ రాష్ట్రపు కలాయిరిపట్టు, రైతుల పైన రూపొందించిన మైం షో, పేరెంట్స్ పై రూపొందించిన స్కిట్స్, వివిధ పాటలపై విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్ రావు, దయాకర్ రావు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆదర్శ పాఠశాల, కళాశాలలో 11వ వార్షికోత్సవ వేడుకలు




గంభీరావుపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో 11వ వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ రమేష్ గారి అధ్యక్షతన జరిగాయి అతిథులుగా నాగంపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాల ఎల్లయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంటి గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోరంటాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు గంభీరావుపేట ప్రధానోపాధ్యాయులు పద్మాదేవి మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎర్ర సత్యనారాయణ వర్జునాయక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వార్షిక నివేదికలు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. ఇప్పటివరకు 23 మంది విద్యార్థులు బాసర ఐఐటీలు సీట్లను సాధించారని ప్రతి సంవత్సరం 100% ఉత్తీర్ణతతో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తీర్ణత పొందుతున్నారని తెలిపారు ఉపాధ్యాయ బృంద సహకారంతో ఈ సంవత్సరం పాఠశాల పీఎం శ్రీ కి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అతిధులు మాట్లాడుతూ. విద్యార్థుల యొక్క ఉన్నత అభివృద్ధికి పట్టుదలతో కృషి చేస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు వచ్చే పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో కూడా 100% ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలన్నారు అనంతరం వివిధ ఆటలు మరియు విద్యావిషయక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి

## జీవన్ రెడ్డి ని విమర్శించే నైతహక్కు బిజెపి నాయకులకు లేదు

**పట్టణ మహిళ క్రాంగ్రెస్ అధ్యక్షురాలు అందె భవిత రాణి**



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజాజ్యోతి) : మాజీ మంత్రి ,ప్రస్తుత ఎంఎల్ సి ,రాష్ట్ర సీనియర్ నాయకులు తాడిపర్తి జీవన్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు భారతీయ జనతా పార్టీ నాయకులకు లేదని పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అందె భవిత రాణి అన్నారు.మంగళవారం అమె మాట్లాడుతూ జీవన్ రెడ్డి నిజామాబాద్ ఎంపి గా పోటీ చేస్తే బిజెపి పార్టీ ఓడిపోతుందని భయంతోనే ఇలాంటి చౌకాబారు విమర్శలు చేస్తున్నారని, మీ పార్టీ నాయకులె ఎంపి దర్మపురి అరవింద్ కు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిని చేస్తె వారి పైన చర్యలు తీసుకోవడం చేతకాక కాంగ్రెస్ పార్టీలో ఆణిముత్యాలాంటి జీవరెడ్డి, వారి తమ్ముడు దేవేందర్ రెడ్డిని విమర్షించడం బాధకరం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అరవింద్ తండ్రి డి. శ్రీనివాస్ సంపాదించిన అవినీతి సొమ్ముతో బిజెపి టికెట్ మీద పోటి చేసి గెలిచి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎనాడు మీలాగ కులాలు, మతాలు, దేవుండ్ల పేరు చెప్పి ఓట్లు అడగలేదని జీవన్ రెడ్డి జీవితమంత ప్రజా సేవలోనే గడిచిందని ఆయనను విమర్శించే ముందు మీస్థాయి ఏంటో ఆలోచించుకోవాలన్నారు. జగిత్యాల లో పార్టీ గెలువలేదని తెలిసికూడ ఎంపి అరవింద్ తనకోసం ఓట్లు పెంచుకోవటానికి మహిళ నాయకురాలు భోగ శ్రావణి ని అభ్యర్థి గా నిలబెట్టి ఓటమికి కారణం కాలేదా – కోరుట్ల నియోజకవర్గంలో ఎంతో మందికి ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని చివరకు అందరికి మోసం చేసి తనే నిలబడడంలో ఆంతర్యమేమిటో ప్రజలకు బిజెపి పార్టీ నాయకులకు తెలియ జేయవలసిన అవసరముందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజక వర్గాలలో పార్టీ నాయకుల జీవితలతో ఆడుకున్న అరవింద్ రాజకీయం ప్రజలను తెలిసిపోయిందిఅన్నారు ఈసారి ప్రజలు అరవింద్ నీ ఓడిస్తారని తెలిసి జీవన్ రెడ్డి, వారి సోదరుడు దేవెందర్ రెడ్డి పై పనికి రాని విమర్షిస్తున్నారని ఆమె అన్నారు ఇప్పటికైన మా నాయకులపై విమర్శలు మానుకోకపోతే కాంగ్రెస్ నాయకులు చూస్తు ఊరిరుకోరని హెచ్చరిస్తున్నమన్నారు. ముందు మీ పార్టీ నాయకులను కార్యాకర్తలనూ గౌరవించటం అరవింద్ నేర్చుకోవాలని ఆమె అన్నారు వచ్చే పార్లమెంటుకు జరిగే ఎన్నికల్లో నిజామాబాద్ఎంపి గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్తిని పెద్ద మెజార్టీతో గెలిపించుకుంటామాని భవిత రాణి అన్నారు గెలుపులో మహిళ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోసిస్తుంది అని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి 6 గ్యారెంటీల తో పార్టీ గెలుస్తుందని తెలిసి బిజెపి, టిఆర్ ఎస్ పార్టీ నాయకులు భయపడి చౌకబారు విమర్షలు ఆరోపించడం మానుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## పగడ్బందీగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత**



జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి) : ఈ నెల 28 నుండి మార్చి 14 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరాల వార్షిక పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు 14,542 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందులో 12,400 మంది జనరల్, 2142 వొకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. మొదటి సంవత్సరంలో 5717, రెండవ సంవత్సరంలో 6683 మంది,వొకేషనల్ కోర్సులో మొదటి సంవత్సరంలో 949, రెండవ సంవత్సరంలో 1193 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతీ కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేయాలని, 144 సెక్షన్ విధించాలని, పరీక్ష సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందో బస్తు ఏర్పాటుచేయాలనీ, పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అగ్నిమాపక ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లు పరిశీలించాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. ఇన్విజిలేటర్ల కోసం అవసరమైన ఉపాధ్యాయులను డిప్యూట్ చేయాలని విద్య శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే వారంలోగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులుగా చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి ముందే ఆర్టీసి బస్సులను రీ షెడ్యూల్ చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి నారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## రాంచంద్రం గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

బీరుపూర్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): బీరుపూర్ గ్రామానికి చెందిన పులి రాంచంద్రం గౌడ్ గత 5 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి బీర్పూర్ గౌడ సంగం తరుపున 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ యూత్ గౌడ సంఘం అధ్యక్షుడు భైరవేణి సత్యనారాయణ గౌడ, పులి సతీష్ గౌడ్, కందుల శ్రీను గౌడ్, కందుల ప్రభాకర్ గౌడ్, ఒల్లల శేఖర్, పులి నర్సయ్య, రేవంత్ గౌడ్, నాయిని గణేష్ గౌడ్, గుర్రం రవి గౌడ్, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 56 క్వింటాళ్ళ పిడిఎఫ్ బియ్యం పట్టివేత



కొడిమ్యాల,ఫిబ్రవరి 20,(ప్రజాజ్యోతి):మండలంలోని నర్సింహులపల్లె గ్రామంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు,బీసీ కాలనీ(గంగిరెద్దుల వారి ఇండ్లు)లోని రేకుల షెడ్డులో అక్రమంగా నిల్వ ఉంచిన 56 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకొని మల్యాల ఎంఎస్ఎల్ పాయింట్ కు తరలించినట్లు మల్యాల సివిల్ సప్లై డిటి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిడివేఫ్ బియ్యం అక్రమంగా తరలించిన,క్రయ విక్రయాలు జరిపిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో జగిత్యాల సివిల్ సప్లై డిటి వరప్రసాద్,మల్యాల సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ స్వామి,కొడిమ్యాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

**బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది పుప్పాల లింబాద్రి.**



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజాజ్యోతి) :మున్సిపల్ గ్రామ పంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి సీఎంకు విజ్ఞప్తి చేశారు మంగళవారం అయినా విలేకరులతో మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలతో పాటు గ్రామపంచాయతీలలో పా రిశుద్ధ కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని కార్మికులు రేక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికులకు జీతాలు ఇవ్వాలన్నారు. లేని యెడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజాజ్యోతి) : మెట్ పల్లి మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మోహన్ ను మంగళవారం బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్ మర్యాపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. మెట్ పల్లి పట్టణం అభివృద్ధి జరిగేలా కృషి చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మర్రి పోచయ్య , మెట్ పల్లి బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**విద్యార్థులకు అవగాహన కల్పించిన అధ్యాపకులు**



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి ( ప్రజాజ్యోతి) :జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్ ఎస్ ఎస్) ప్రోగ్రాం అధికారి, డిగ్రీ కళాశాల అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు కే.వేంకయ్య పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ.ఏ మరియు బీ.కాం కోర్సులు ఉన్నాయని, ఇవి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవం గల, అన్ని అర్హతలు గల ఉపన్యాసకులు ఉన్నారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కే. వేంకయ్య జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ మాట్లాడుతూ, విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దటాని మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బోధన మరియు బోధనేతర సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తోందన్నారు.గత కొన్ని సంవత్సరాల నుంచి పీ జీ కోర్సులతో పాటు ఇతర స్థాయిల్లో మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిలిచారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ ప్రశంసించారు. అర్థశాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి కే.వెంకయ్య, స్థానిక కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ లతో పాటు సిబ్బంది సంయుక్తంగా కళాశాలలో ప్రథమ సంవత్సరం హెచ్ ఈ సీ మరియు సీ ఈ సీ కోర్సుల్లో అత్యధిక మార్కులు పొందిన ఇర్ఫాన్ మరియు శ్రేయ అనే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.ఆనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరూ విధిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే చేరాలని, నాణ్యత గల బోధకులు ఉన్నారని, దాంతో విద్యా బోధన పటిష్టంగా ఉంటుందని వారు ప్రకటించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని అందువల్ల విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది సంతోష్ సరోజ, బాబులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి




మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తాహెర్ హు సేన్ అన్నారు. స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ తరవాత చదువును ఆపివేయకుండా కొనసాగించాలన్నారు. మహిళలు కచ్చితంగా ఉన్నత చదువులు చదివితే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. నేటి ఈ బాలికలు భావి తరాలకు దిక్సుచిగా నిలవలన్నారు. అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న ఎంతో మంది పూర్వ విద్యార్థులు నేడు మంచి స్థానాల్లో ఉన్నారన్నారు. విద్యార్థినీలు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను అలరించాయి. పలు క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, శశాంక్, తిరుపతి, తిరుమల్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీపా రాణి, రజిత, సిబ్బంది శ్రీనివాస్, రాజయ్య, సుజాత, అర్జయ్య, పద్మ , చందు లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారు



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి) :విద్యార్థులు ఇష్టపడి చదివితేనే అన్ని రంగాల్లో రాణించడంతో పాటు, కష్టమనేది తెలియదని – పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు.పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము జూనియర్ కళాశాలలో ఆయా సంవత్సరాలకు సంబంధించిన పదవతరగతి పూర్వ విద్యార్థుల సమావేశమును నిర్వహించి మాట్లాడారు.ప్రిన్సిపాల్ కే విద్యాసాగర్ మాట్లాడుతూ– పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసమును వృద్ధి చేసుకోవాలని అన్నారు. గురుకుల సొసైటీ విద్యా విధానాలకు తగ్గట్లుగా విద్యను బోధించుచున్నామని అన్నారు.ప్రత్యేక చదువు, పరీక్షలను నిరంతరంగా నిర్వహించుచున్నామని అన్నారు.ఆరోగ్యకరమైన ఆహారమును అందించుచున్నామని అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, ఉపాధ్యక్షులు డీఈ తిరుపతి లు మాట్లాడుతూ– పదవతగతి, ఇంటర్ విద్యార్థులు బాగా చదవాలని అన్నారు .మా వంతు సహకారం విద్యార్థులకోసం అందిస్తామని అన్నారు.త్వరలో పూర్వ విద్యార్థుల సమ్మేళనమును ఏర్పాటు చేయనున్నామని అన్నారు.విద్యార్థులు శ్రద్ధతో, గట్టి సంకల్పముతో,ఆత్మవిశ్వాసముతో బాగా ఇష్టపడి చదవాలన్నారు. గత సంవత్సరము పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన పదవ, ఇంటర్ విద్యార్థులకు పదివేల నగదు రూపాయలను, ఈ విద్యా సంవత్సరము 5 నుండి 10 వ తరగతివరకు యస్ ఏ పరీక్షల్లో మొదటి ర్యాంకులను పొందిన విద్యార్థులకు, ప్రస్తుత 10 వ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు, పెన్నులు, పరీక్షా ప్యాడ్ లను బహుమతులుగా ఉచితంగా అందజేశారు. పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో కట్కం మహేశ్, శ్రీనివాసరెడ్డి,దేవేందర్,అల్లూరి మహేందర్ రెడ్డి, ఉపేందర్,చంద్రయ్య , కళాశాల, విద్యాలయము అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కాసిపేట శివాజీ



గోదావరిఖని, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోదావరిఖనికి చెందిన కాసిపేట శివాజీ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర పదాధికారుల జాబితా సోమవారం సాయంత్రం ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఎక్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శివాజీ నియామక పత్రాన్ని తీసుకున్నారు.కాసిపేట శివాజీ 15 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో వివిధ బాధ్యతలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు గాను రాష్ట్ర కోశాధికారి నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు.కాగా తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కు శివాజీ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. రానిన్న రోజుల్లో పార్టీ మరింతగా బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## గోపా(గౌడ ఆఫీషల్స్&ప్రొఫెషనల్స్) క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సుద్దాల రాజేశ్వర్ గౌడ్

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజాజ్యోతి) : పట్టణంలోని మహిళ రవీంద్ర జూనియర్ కళాశాలలో మంగళవారం గోపా(గౌడ ఆఫీషల్స్& ప్రొఫెషనల్స్) క్యాలెండర్ 2024 ను మెట్ పల్లి మండల అధ్యక్షుడు సుద్దాల రాజేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పుల్ల వెంకటేశ్వర్లు గౌడ్,ప్రధాన కార్యదర్శి కోటగిరి అరుణ్ గౌడ్,కోటగిరి విక్రమ్ గౌడ్,జుంగుల వెంకటేష్ గౌడ్, పుల్ల సౌజన్య గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాస్మా నూతన కార్యవర్గానికి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత శుభాకాంక్షలు



జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రాస్మా) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. నూతన కార్యవర్గానికి దావ వసంత శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రస్మా సభ్యులకు తమ సహాయ సహకారాలు ఎల్లాప్పుడు ఉంటాయని చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు, జనరల్ సెక్రెటరీ మహదేవ్, ట్రెజరర్ కృష్ణప్రసాద్, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కు మూడురోజులు బంద్




మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజాజ్యోతి) ; మెట్ పల్లి పట్టణంలోసమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ, మెట్ పల్లి వ్యాపారస్తులు, కమిషన్ ఏజంట్, హమాలి, దడవాయి, ఆడకూలీల విజ్ఞప్తి మేరకు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులు మార్కెట్ యార్డు మెట్ పల్లి లో కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి తెలిపారు రైతు సోదరులు మార్కెట్ కమిటీకి సహకరించాలని కోరారు.

# కేశవపట్నం సమ్మక్క జాతరకు సకల ఏర్పాట్లు



శంకరపట్నం, ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి) శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర ఏర్పాట్లను కరీంనగర్ జిల్లా అధికారులు డిఆర్డిఏ పిడి శ్రీధర్, ఎండోమెంట్ ఏసి ఏ. చంద్రశేఖర్, డివిజన్ ఇన్స్పెక్టర్, హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి, మండల తహసీల్దార్ అనుపమ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి లు సందర్శించి భక్తులకు కల్పించవలసిన వసతులను, ఏర్పాట్లను పరిశీలించారు. తెలంగాణలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మేడారం తర్వాత అంతటి ఆదరణ స్థానికంగా కేశవపట్నం జాతర ప్రఖ్యాతి చెందింది. ఇక్కడి జాతరకు తెలంగాణలోని వివిధ జిల్లాల నుండే కాకుండా ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గఢ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు వచ్చి తమన్న తీర్చుకుంటుంటారు. చరిత్రలోకి వెళితే 1978లో కేశవపట్నం గ్రామ గౌడ సంఘం పెద్ద మనుషులు గడ్డం లింగయ్య, గుర్రం వీరయ్యలకు కలలో వనదేవతలు కనిపించడం తో మరో 10 మందితో కలిసి మేడారంలోని కోయ పూజారులను సంప్రదించి, గ్రామ శివారులోని వెంకయ్య గుట్టలోని గుహలో దేవతలకు ఆవాసం ఏర్పరిచి ఊరి మధ్యలో గద్దెలను నిర్మించి, దేవతలను ప్రతిష్టించి, గడ్డం లింగయ్య, గౌడిశాల లక్ష్మీ నర్సులు పూజారులుగా జాతర నిర్వహణ ప్రారంభించారు. అనతి కాలంలోనే కోరుకున్న వారి కోరికలను తీర్చి కేశవపట్నం శ్రీ సమ్మక్క, సారలమ్మ దేవతలు భక్తుల విశ్వాసము పొంది, దీంతో చుట్టుపక్కల లోని ప్రజలు ఎడ్ల బండ్లలో వచ్చి పరిసర ప్రాంతాలలో మూడు రోజులపాటు బస చేసి మొక్కులు చెల్లించుకునేవారితో పెద్ద ఎత్తున ఆదరణ పెరిగి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండవ మేడారంగా గుర్తింపు పొందింది. అప్పటిదాకా కమిటీ ఆధ్వర్యంలో సాగిన జాతర దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్ళింది. అప్పటినుండి దేవాదాయ, జాతర కమిటీ సంయుక్తంగా జాతరను నిర్వహిస్తున్నారు. భక్తుల విశ్వాసం పొంది రద్దీ పెరిగి మేడారం సమ్మక్క, సారలమ్మ ఆలయం మాదిరిగా గద్దెల చుట్టూ ఇనుప చువ్వల కంచే, ఆలయం చుట్టూ ప్రహరీ గోడని నిర్మించారు.ఏటేటా జనం రద్దీ పెరుగుతూ సుమారుగా రెండు లక్షల మంది అమ్మవార్లను దర్శించుకునే భక్తుల సౌకర్యం కోసం ఆలయం వద్ద కేశఖండన,ఎత్తు బంగారం దుకాణం, ఇతర దుకాణాలు, ఎల్లమ్మ గుడి సమీపంలో గల జంపన్న వాగులో స్నానాలు, ఆదునాతన స్నాన ఘట్టాలు, మంచినీరు, శీతల పానీయం వైద్య సేవలు, పోలీసు భద్రత,బట్టల మార్పిడి గదులు, విద్యుత్ వీధి దీపాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం వంటి వసతులు కల్పించారు. నేడు సారలమ్మ గద్దెకు వస్తుందని, రేపు సాయంత్రం సమ్మక్క తల్లి గద్దెకు వస్తుందని, 23న మొక్కుల సమర్పణ, 24న దేవతల వన ప్రవేశం జరుగుతుందని ఆలయ ఈవో, ఉత్సవ కమిటీ చైర్మన్ గుర్రం స్వామి గౌడ్ తెలిపారు.

## మెట్ పల్లి పట్టణ సుందరికరణలో మున్సిపల్ బడ్జెట్ కు కౌన్సిల్ ఆమోదం.



**అంచన ఆదాయం1876.25, వ్యయం 1889.54 లక్షలు**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజాజ్యోతి) :మెట్ పల్లి పట్టణ సుందరీకరణలో భాగంగామెట్ పల్లి పురపాలక సంఘ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్ పై మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బడ్జెట్ సమావేశం చైర్పర్సన్ రాణవేణి సుజాత అధ్యక్షతన నిర్వహించగా కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు.2024-25 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ప్రారంభ నిలువ 13.29 లక్షలుగా,అంచనాదాయం గ్రాట్స్ కలుపుకొని 1876.25 లక్షలు కలుపుకొని మొత్తం అంచనా వ్యాయం 1889.54 లక్షల బడ్జెట్ అవుతుందని చేర్మన్ ప్రతిపాదించగా సభ్యులందరు కగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈప్రత్యేక బడ్జెట్ సమావేశంలో వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు,కమిషనర్ మోహన్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యుల తో పాటు మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఫ్రీ పేస్ట్ గేమ్స్



సుల్తానాబాద్,ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ): క్రీడల ద్వారా మానసిక ఉల్లోసం, ప్రశాంతత లభి స్తుందని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఫ్రీ పేస్ట్ కార్యక్రమంలో నర్సరీ,ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు రన్నింగ్, ఫ్రాగ్ జంప్, బుక్ బ్యాలెన్స్, మ్యూజికల్ చైర్ మొదలైన ఆటలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల వలన కలిగే లాభాలను వివరించారు. క్రీడా పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి పత్రాన్ని అందజేసిన తాసిల్దార్



సుల్తానాబాద్ ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి) ఇటీవల పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బిరుదు రాజమల్లు గుండెపోటుతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిరుదు రాజమల్లు కు శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ శాసనసభ నుండి వచ్చినటువంటి శ్రద్ధాంజలి పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సతీమణి సుశీల, బిరుదు తనయుడు కోడలు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ, స్వరూప,బిరుదు సంతోష్ కుటుంబ సభ్యులకు తహసీల్దార్ మధుసుదన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్బయ్య, తదితరులు వున్నారు.

## ఆదర్శ పాఠశాలలో అంబరాన్ని అంటిన వీడ్కోలు పార్టీ వేడుకలు



మల్లాపూర్ ఫిబ్రవరి 20,ప్రజాజ్యోతి: విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో రాణించాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అలీమొద్దీన్ అన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ అలీమొద్దీన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో ఆడి విద్యార్థులను ఉపాధ్యాయులని ఆనంద డోలికల్లో ముంచేశారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫేర్వెల్ డే లో పాఠశాల విద్యార్థులు ఆట పాటలతో డ్యాన్సులతో సందడి చేసి తమ వీడ్కోలు పార్టీకి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్



ఇల్లంతకుంట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) మండలంలోని గాలి పెల్లి గ్రామంలో ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24 ,25 తేదీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ ,వాలీబాల్ క్రీడలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ కి ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి కి వైస్ ఎంపీపీ శ్రీ సుధగోని శ్రీనాథ్ గౌడ్ కి ఈతరం యువజన సంఘం సభ్యులు గ్రామ ప్రజలు అందజేశారు కబడ్డీ వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించేందుకు విచ్చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ తరం యువజన సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అధికారులు పని చేయాలి

**- జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**



జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మాగాంధీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం పని చేయాలని గ్రామాల్లో నర్సరీలు పల్లె ప్రకృతి వనాలు వైకుంఠ దామలు నెలకొల్పి దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. గత ప్రభుత్వ హయాంలోని సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ నూతన ప్రభుత్వం అమలుచేసే పథకాలను సమన్వయంతో ప్రజలందరికీ అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. పల్లెప్రగతి కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తూ గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ మరియు సెక్రెటరీస్ సహకారంతో గ్రామాలలో శానిటేషన్ మరియు పచ్చదనం పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తు ప్రతి ఒక్క గ్రామం శుభ్రంగా ఉండాలన్నారు. గ్రామంలోని వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్ర పరుస్తూ గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధుల మరియు గ్రామ ప్రజల సమన్వయంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని ఎంపీడీవోలకు వసంత సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, డిప్యూటీ సీఈఓ రఘువరన్, డిఆర్డిఏ సంపత్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## గొప్ప మనసు చాటుకున్న ప్రభుత్వ విప్ 'ఆది' శ్రీనివాస్

**యువతి పెళ్ళికి ఆర్థిక సాయం**



వేములవాడ, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేద యువతి పెళ్ళికి అండగా నిలిచి గొప్ప మనస్సు చాటుకున్నారు. కథలపూర్ మండలం తుర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన వెంగల రాధ-సురేష్ దంపతుల కుమార్తె హారిక వివాహం ఈనెల 29న కరీంనగర్ లో జరగనుంది. నిరుపేద కుటుంబం కావడంతో ఆమె వివాహానికి తన వంతు సాయంగా రూ.10వేల ఆర్థిక సాయం అందించి, అండగా నిలిచాడు. ఆది శ్రీనివాస్ సూచన మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుం మధు, కనికరపు రాకేష్, ఖమ్మం గణేష్, హరీష్ ఇతర నాయకులు వేములవాడ పట్టణంలోని 12వ వార్డ్ సాయి నగర్ లో నివాసం ఉంటున్న హారిక తల్లిదండ్రులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా యువతి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో అండగా నిలిచిన ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు.

## రెడ్డి విజ్ఞాన పరిషత్ అభివృద్ధికి పాటుపడతా

**న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి**



కరీంనగర్, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): రాజా బహద్దూర్ వెంకటరామా రెడ్డి విజ్ఞాన పరిషత్ (రెడ్డి సంక్షేమ సంఘం) కరీంనగర్ ఉమ్మడి జిల్లా న్యాయ సలహాదారుడిగా కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాది బేతి మహేందర్ రెడ్డిని రెడ్డి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా న్యాయ సలహాదారుడిగా ఎన్నికైన బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్బివిఅర్అర్ రెడ్డి సంక్షేమ సంఘం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిబద్ధతో పని చేస్తానని, అలాగే ఎలాంటి అవినీతికి, అక్రమాలకు తావు లేకుండా ఏదురొడ్డి పోరాడుతూ సంఘ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇదే కాకుండా గతంలో జరిగిన రెడ్డి సంఘం భూముల ఆక్రమణల పై కూడా న్యాయస్థానంలో పోరాడి తిరిగి ఆ భూములను స్వాధినపరుచుకునే దాకా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని డ్డి ధీమా వ్యక్తం చేస్తూ తన నియామకానికి సహకరించిన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారిలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గన్ను మహేశ్వర్ రెడ్డి, దారం జగన్నాథ రెడ్డి, ఎడమ శేఖర్ రెడ్డి, గుజ్జుల రేష్మ, చింతల శ్రీనివాస్ రెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, ఏడబోయిన శ్రీనివాస్ రెడ్డి, రావుల కిరణ్ రెడ్డి, రాయిరెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రక్తహీనత, పోషకాహార లోపాలపై విద్యార్థులకు అవగాహన

వేములవాడ, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రక్తహీనత ముక్త్ భారత్" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కేసులను గుర్తించి తదనుగుణంగా చికిత్స అందించారు. రక్తహీనత, పోషకాహార లోపాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్, డాక్టర్ పావని,డాక్టర్ లహరిక, ఎన్ఎస్ఎస్ పీవో అంజయ్య, ఫార్మసిస్ట్ గౌస్, ఏఎన్ఎం సౌజన్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డివైడర్ కి ఇరువైపులా చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది



సుల్తానాబాద్ ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి) రాజీవ్ రహదారి మధ్యలో ఉన్న డివైడర్లలో పచ్చదనం పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధను వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ రహదారి పొడవునా చెట్ల మధ్యలో పేరుకుపోయిన చెత్త చదారాన్ని డివైడర్ పక్కన ఉన్న మట్టిని తొలగించారు అనంతరం మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా డివైడర్ మధ్యలో ఎండిపోయిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో ఆహ్లాదాన్ని అందించే పూల మొక్కలను ఏర్పాటు చేస్తామని డివైడర్ మధ్యలో ఎలాంటి చెత్త చేదారాన్ని ప్లాస్టిక్ బాటిల్స్ కవర్లు వ్యాపారస్తులు పడేయవద్దని అలాగే చెట్లకు నిత్యం నీరు వసతిని కల్పిస్తూ పచ్చదనం పరిశుభ్రత ఉట్టి పడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ పాటు పలువురు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**ఎమ్మెల్యే విజయ రమణారావు**



సుల్తానాబాద్ ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం, ఐతరాజ్ పల్లి గ్రామానికి చెందిన తొంటి బీరయ్య గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో కాంగ్రెస్ పార్టీ బీమా ద్వారా వారి కుటుంబ సభ్యులకు 2,00,000 రూపాయల చెక్కును అలాగే ఎలిగేడు మండలం, సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన జాతరగొండ రజిత ఓదెలు కుటుంబ సభ్యులకు 2,00,000 చెక్కును మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్,మినిపల ప్రకాష్ రావు,దన్యక్ దామోదర్ రావు,సాయిరి మహేందర్,హర్షనపల్లి వెంకటేశ్వర్ రావు, గుజ్జెటి వెంకన్న,సమా రాజేశ్వర్ రెడ్డి, చిలుక సతీష్,ఎర్రం రాజిరెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధే మా లక్ష్యం

**ఇసుక,బూడిద దోపిడిని అరికడతాం**
**2400మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపడతాం**
**సిఎస్ఆర్ నిధులు ఇక్కడే వెచ్చిస్తాం**
**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**




గోదావరిఖని, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): రామగుండం పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, అందుకు సింగరేణి, ఎన్టీపీసీ ,ఆర్ఎఫ్ సి ఎల్ సహకారం తీసుకుంటామని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. మంగళవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామగుండం నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ వైఖరి వల్లే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు విమర్శించారు. సుమారు రూ.1500 కోట్ల సిఎస్ఆర్ నిధులు నియోజకవర్గాలకు తరలి వెళ్లాయని, అడిగేవారు లేకనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇసుక ,బూడిద దోపిడి గురవుతుందని, దొంగ రవాణా జరగకుండా తాము అడ్డుకుంటామని ,ఇందుకోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన చెప్పారు.గత ప్రభుత్వం రామగుండంను బొందల గడ్డగా మార్చిందని, నీరు, దుమ్ము ధూళితో అక్కడి గాలి, వాతావరణం కాలుష్యం అవుతుందన్నారు. ఎలాంటి చర్యలు చేపట్టినప్పటికీ కాలుష్యాన్ని నివారించలేమని, మొక్కలు నాటడమే దీనికి ప్రత్యామ్నాయం అన్నారు. ఇందుకోసం సింగరేణి యాజమాన్యం సహకారంతో మిలియన్ మొక్కలు నాటేందుకు సన్నహాలు చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. లక్ష్మీ నగర్ రోడ్ల అభివృద్ధికి తగిన కార్యాచరణ రూపొందించామని,రూ.34కోట్ల నిధులు మంజూరు చేశామని,అతి త్వరలో టెండర్లు ఆహ్వానించి పనులు ప్రారంభిస్తామన్నారు.రామగుండానికి రూ.29కోట్ల నిధులు ఆర్ అండ్ బి కి నిధులు కేటాయించామని,డి ఎం ఎఫ్ టి నిధులు రూ.10కోట్లు,ఎంఎల్ ఏ స్పెషల్ ఫండ్ రూ.10కోట్లు, రామగుండం కార్పొరేషన్ లోని డివిజన్లు, నియోజకవర్గంలోని గ్రామాల , ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి అవసరాల కోసం ఎమ్మెల్యే స్పెషల్ నిధుల నుండి రూ.10కోట్లను కేటాయించామన్నారు.గవర్నమెంట్ ఆసుపత్రి లో ట్రామా సెంటర్ కు శంకుస్థాపన చేశామన్నారు.సింగరేణి నుండి ఎస్ టి పి ల నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తున్నామని,స్థానిక తిలక్ నగర్ లో సింగరేణి సహకారంతో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామని,కార్పొరేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న దోపిడీని ఆపడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు.రానున్న తరానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని, దీనిలో భాగంగా 2400 మెగావాట్ల విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రుల సహకారం తమకు ఉందని ఈ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామని రాజ్ ఠాకూర్ ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి తేజస్విని, ప్రకాష్, కొలిపాక సుజాత,తిప్పారపు శ్రీనివాస్,యుగెందర్ పాల్గొన్నారు.

# బాధితులకు సత్వరమే న్యాయం జరగాలి

**--జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విజిలెన్స్ అండ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరు నిర్వహించారు. దీనికి పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని పేర్కొన్నారు. న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, తద్వారా నిందితులపై చర్యలు తీసుకొని బాధితుల కు అండగా నిలవాలని తెలిపారు. తప్పుడు కేసులను ప్రోత్సహించవద్దని, ఒకటికి రెండుసార్లు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నెలలో ఒక రోజు సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కరీంనగర్ జిల్లాకు మంచి పేరు ఉందని ఈ పేరును ఇలాగే నిలబెట్టేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ పోలీసు అధికారులు చట్ట ప్రకారం నడుచుకోవాలని, అట్రాసిటీ కేసులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు విచారణ చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని చెప్పారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు అంశాలను కలెక్టర్ సి పి దృష్టికి తీసుకొచ్చారు. కేసులను త్వరగా దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పరిహారం తొందరగా అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిడి నతానియల్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆంజనేయులు మేడి మహేష్, రవి నాయక్ , నర్సింగ్ బాబు, కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్, కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి, డిసిఆర్బి ఎస్ఐ నరేష్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలలో వినియోగించే వస్తువులు, పరికరాల ధరలపై అవగాహన

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి) : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్ మంగళవారం సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారంలో భాగంగా వినియోగించే వస్తువులు, పరికరాల ధరలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్దేశించిన ధరల పట్టికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి, వాటిపై అవగాహన కల్పించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయా పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి**



జమ్మికుంట, ఫిబ్రవరి20( ప్రజా జ్యోతి): సోషల్ మీడియా వేదికగా ఎవరిపైన నైనా అనుచిత వ్యాఖ్యలు గానీ అసత్య ప్రచారాలు గాని చేసినట్లయితే వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో జరిగిన ఘటనపై కొందరు కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తూ చట్టానికి వ్యతిరేకంగా అనవసరపు పోస్టులు పెడుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు..ఇకపై ఎవరైనా ఇలాంటి అనవసరపు ప్రచారాలు సామాజిక మాధ్యమాలలో చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఇరు వర్గాల మధ్య జరిగిన సంఘటనను రాష్ట్ర మంత్రిపై రుద్దడం సరైనది కాదు అని, ఎవరైనా తప్పుడు పోస్టులు పెట్టిన, అనవసరపు కామెంట్లు చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.. అనవసరమైన పోస్టులు పెట్టిన వారిపై, ఆ గ్రూప్ అడ్మిన్ పై చర్యలు తీసుకోబడతాయి కావున ఇలాంటి వాటిని ప్రోత్సహించకూడదని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి హెచ్చరించారు

# మిస్సింగ్ కేసు నమోదు



కొడిమ్యాల,ఫిబ్రవరి 20,(ప్రజాజ్యోతి) : కొడిమ్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకరు అదృశ్యం కాగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన గాడిచెర్ల రాజేందర్ రెడ్డి (31)ఈ నెల 19వ తేదీన ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని అతని తండ్రి గాడిచెర్ల బాపురెడ్డి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.